తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
23 ఫిబ్రవరి 2026




నారాయణ.. నారాయణ!
మది విద్యా సంస్థా?... ఫీజుల కర్మాగారమా?
22 Feb 2026 - Page 10
https://epaper.janamsakshi.org/clip/455277

# నారాయణ జూనియర్ కళాశాలకు షోకాజ్ నోటీస్

## ఘటనపై విచారణ చేపట్టిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు


కళాశాలలో అసలేం జరుగుతోంది..?
అర్ధరాత్రి ఘటనపై మౌనం ఎందుకు..? • యాజమాన్య నిర్లక్ష్యం.. విద్యార్థుల పాలిట శాపం
22 Feb 2026 - Page 1
https://epaper.janamsakshi.org/clip/455801

**ఖమ్మం, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):**
ఖమ్మం నగర శివారులోని నారాయణ జూనియర్ కళాశాలలో ఇటీవల చోటుచేసుకున్న ఘటన జిల్లా వ్యాప్తంగా తీవ్ర సంచలనాన్ని రేకెత్తించింది. కళాశాల వసతిగృహంలో తమ పిల్లలకు భద్రత, రక్షణ ఉందా అనే సందేహం అక్కడ చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళనకు దారి తీసింది. కళాశాలలో అర్ధరాత్రి సమయంలో విద్యార్థుల మధ్య జరిగిన ఘర్షణ ఒకరిపై ఒకరు ముష్టి ఘాతాలు చేసుకునే స్థాయికి చేరడం, దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై జనంసాక్షి వరుసగా ప్రత్యేక కథనాలను ప్రచురించి, కార్పొరేట్ ముసుగులో నడుస్తున్న విద్యా సంస్థలోని లోటుపాట్లను పాఠకుల ముందుకు తీసుకొచ్చింది. విద్యను వ్యాపారంగా మార్చి, విద్యార్థుల భద్రతను నిర్లక్ష్యం చేసిన వైనాన్ని కళ్లకు కట్టినట్లు జనంసాక్షి తన కథనాల్లో వెల్లడించింది. ఈ కథనాల కు స్పందించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆదివారం ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల ప్రాంతం లో ఉన్న నారాయణ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. కళాశాలలో జరిగిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టిన అధికారులు, కళాశాల యాజమాన్యానికి షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఘటనపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆదేశించారు. యాజమాన్యం వివరణ సమర్పించిన అనంతరం, విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి జనంసాక్షికి తెలిపారు.



# శేరిలింగంపల్లి సర్కిల్‌కు భారమైన చైన్‌మెన్

### అర్జీలు పట్టించుకోడు... క్షేత్ర పర్యటనకు వెళ్లేది లేదు!

ఫీల్డ్ సర్వేలు లేక అధికారులకు ఇబ్బందులు

మెయిన్‌లైన్

- పని వద్దు... పైసలే ముద్దు అనే ధోరణి
- రిటైర్మెంట్ దగ్గర్లో ఉండి బాధ్యతలు తూలనాడుతున్నారు
- శేరిలింగంపల్లి సర్కిల్‌కు భారంగా మారిన చైన్ మెన్...
- తక్షణమే తొలగించాలంటూ స్థానికుల డిమాండ్

### టీజీ ఐసెట్ కోసం టి-సాట్

# స్పెషల్ డిజిటల్ లెసన్స్

### ఫిబ్రవరి 23వ తేది నుండి ప్రసారాలు

- 80 రోజులు 320 ఎపిసోడ్స్
- సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి



పలు పోటీ పరీక్షలకు డిజిటల్ లెసన్స్ అందిస్తోన్న టి-సాట్ నెట్వర్క్ తెలంగాణ ఐసెట్ 2026 పరీక్షలకు సైతం డిటిటల్ లెసన్స్ అందిస్తోందని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణ లోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఆధ్వర్యం లో నిర్వహించే ఎం.బి.ఎ మరియు ఎం.సి.ఎ అర్హత పరీక్ష ఐసెట్ కోసం ఫిబ్రవరి 23వ తేది సోమవారం నుండి ప్రసారాలు మొదలౌతాయన్నారు. తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2026 మే 13,14వ తేదీన జరగనుండగా ఎనలిటిక్ ఎబిలిటీ, మాథమెటిక్స్, కమ్యూనికేషన్ ఎబిలిటీ తదితర సబ్జెక్టులపై రోజుకు రెండు సబ్జెక్టుల చొప్పున ప్రసారం చేయనున్నామని, విద్యా ఛానల్ లో ఉదయం ఐదు నుండి ఆరు గంటల వరకు, నిపుణ ఛానల్ లో సాయంత్రం ఐదు నుండి ఆరు గంటల వరకు డిజిటల్ లెసన్స్ ప్రసామౌతాయని సీఈవో వివరించారు. తెలంగాణాలోని విద్యార్థులు టి-సాట్ డిజిటల్ లెసన్స్ సద్వినియోగం చేసుకోవాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

# వారాంతపు సంతలు మానవీయ కోణమా? ప్రజా సమస్యా?


- ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ సమస్యలు
- వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
- బిల్డింగ్ యజమానులు వసూళ్లు
- అధికారుల నిర్లక్ష్యం


మిగిలిన మెయిన్‌లో

### మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇంటర్ పబ్లిక్

# పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- 66,148 మంది 1వ సం., 69,050 మంది 2వ సంవత్సరం విద్యార్థులు
- 151 పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు
- కాపీయింగ్ నివారణకు స్పెషల్ స్క్వాడ్స్


మిగిలిన మెయిన్‌లో

# చెరువులో పడి మహిళ మృతి



**షాబాద్, (జనంసాక్షి) :** చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి తెలిపిన సమాచారం మేరకు మండల పరిధిలోని తాళ్లపల్లి కి చెందిన ఆశిగారి మనీషా (28) హైదరాబాద్ కూరగాయల మార్కెట్ కు వెళ్లిన తన భర్త ఆశి నర్సింలు కు శనివారం రాత్రి తొందరగా ఇంటికి రావాలి అని ఫోన్ చేయగానే నర్సింలు పనులు ముగించుకొని మధ్యరాత్రిలోపు వచ్చేసరికి మనీషా కనబడలేకపోవడంతో చుట్టుపక్కల గాలించి, మనీషా తల్లికి సమాచారం అందించగా ఆదివారం ఉదయం తాళ్లపల్లి నాగుల చెరువులో కనిపించగానే అటుగా వెళుతున్న నా తమ్ముడు ఆశిగారి సురేష్ వెంటనే బయటకు తీసేసరికి మృతి చెందినదని. మృతురాలికి ఒక కుమారుడు (8). ఉన్నట్లు తెలుపుతూ మృతురాలి తల్లి ఇచ్చిన. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

### కళ్లెం నవజీవన్ రెడ్డిని సన్మానించిన

## వాస్పరి పోచమ్మ కాలనీవాసులు



**హయత్ నగర్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ పరిధిలోని వాస్పరి పోచమ్మ కాలనీలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ని కాలనీవాసులు ఆత్మీయంగా సన్మానించి, కృతజ్ఞతాభిమానాలను తెలియజేశారు.కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, మౌలిక వసతుల ఏర్పాటులో ప్రత్యేక శ్రద్ధ చూపిన నాయకుడిగా ఆయనను కొనియాడారు. రోడ్ల అభివృద్ధి, డ్రైనేజ్ సౌకర్యాలు, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయించడంతో కాలనీ రూపురేఖలు మారాయని వారు తెలిపారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వెంటనే స్పందించడం ఆయన ప్రత్యేకత అని, ప్రజల మధ్య ఉండే నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని కాలనీవాసులు తెలియజేశారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే తనకు బలం అని, వాస్పరి పోచమ్మ కాలనీ అభివృద్ధికి భవిష్యత్తులో కూడా అదే ఉత్సాహంతో కృషి కొనసాగిస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నర్సింహా, సత్యనారాయణ, అంకమ్మ రావు, శ్రీనివాస్, నవీన్, లింగ రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్ నుంచి చిలకనగర్

## వెళ్లే రహదారి తాత్కాలికంగా మూసివేత




**ఉప్పల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** ఉప్పల్ నుంచి చిలకనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి పైప్‌లైన్ పనుల కారణంగా తాత్కాలికంగా మూసివేశారు. రహదా రిపై పైప్‌లైన్‌కు సంబంధించిన తవ్వకాలు కొనసాగుతున్న నేపథ్యంలో వాహ న రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. పనులు సురక్షితంగా ,వేగంగా పూర్తిచేయడానికి అధికారులు రహదారిని తాత్కాలికంగా బంద్ చేసినట్లు తెలిపారు. ఈ మార్గంలో రోజూ భారీగా వాహనాలు సంచరిస్తుండటంతో ట్రాఫిక్‌ను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లించారు. సంబంధిత విభాగాల సిబ్బంది అక్కడే ఉండి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ప్రత్యేకంగా ఉద్యోగులు, విద్యార్థులు ,స్థానికులు ముందస్తుగా తమ ప్రయాణ ప్రణాళికను సిద్ధం చేసు కుని, ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని అధికారులు సూచిం చారు. పనులు పూర్తయ్యే వరకు ప్రజలు సహకరించి జాగ్రత్తగా ప్రయాణిం చాలని కోరారు. పనులు త్వరితగతిన పూర్తిచేసి రహదారిని సాధారణ రాక పోకలకు తిరిగి అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు వెల్లడించారు.

# తిమ్మారెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

**నవాబుపేట్ (జనంసాక్షి):** నవాబు పేట్ మండల పరిధిలోనితిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వము మంజూరు చేసిన 18. ఇండ్లు 5 ఇండ్లు నిర్మాణంలో క్రాస్ అవుతున్నాయి . అందులో ఇంకా 5 ఇండ్లు ఇంటి నిర్మాణం పూర్తి అయ్యింది ప్రారంభానికి సిద్ధమయ్యాయి. అందులో మొట్టమొదటిగా పనులు పూర్తయి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇల్లును మంగలి ప్రవళిక రాజు కు ఇందిరమ్మ ఇల్లు గత మూడు నెలల కింద మంజూరు అవ్వడం జరిగింది ప్రభుత్వము ఇచ్చే ఆరు లక్షలతో ఇల్లు పూర్తికానీ ఎడల అందులోకి మిగతా డబ్బులు జమ చేసి ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసినారు. కాంగ్రెస్ ప్రభుత్వము ఇచ్చిన హామీలు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు విద్యుత్, రైతుబంధు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, సన్న బియ్యం, రేషన్ కార్డులు, బతుకమ్మ చీరలు, అనేక రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో అండర్ డ్రైనేజీ, మంచినీటి సమస్య, వీధిలైట్లు, సీసీ కెమెరాలు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తుందని అన్నారు. గతంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే కాలే యాదయ్య చేవెళ్ల నియోజకవర్గం లోని ఏ గ్రామంలో ఏం పని చేసిందో ధైర్యంగా ముందుకొచ్చి దమ్ముంటే చూపించాలని వారు డిమాండ్ చేశారు.

**చిట్టీగిద్దా గేట్ నుండి వట్టిమీనపల్లి భిటి రోడ్డును బాగు చేయాలన్న బాధ లేదా కాలే యాదన్న...**

చేవెళ్ల నియోజకవర్గంలోని 15 సంవత్సరాల నుండి ఎమ్మెల్యేగా పనిచేస్తున్న కాలే యాదయ్య బిటి రోడ్లు బాగు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కనికరించని కాలే యాదన్న రోడ్ల సంగతి కనిపించడం లేదా నవాబుపేట్ మండల కేంద్రం లోని చిట్టిగిద్దా గేట్ నుండి వట్టిమినేనిపల్లి వరకు రోడ్డు గుంతల భయంతో ఎంతోమంది తీవ్ర గాయాలైన ఎమ్మెల్యే యాదయ్యకు కంటికి కనిపించడం లేదని వారు తెలిపారు. మండల కేంద్రం లోని ప్రజలు ఎన్నిసార్లు ఎమ్మెల్యేకు విన్నవించిన రోడ్డును బాగు చేద్దామని అనిపించట్లేదా. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి మూడు కిలోమీటర్లు రోడ్డు నిర్మించడానికి చేతకాని ఎమ్మెల్యే అని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా ఇంక రెండు సంవత్సరాలలో గ్రామాలలోని రోడ్లన్నీ పూర్తిగా నిర్మించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి పార్టీలు మారే సమస్యలలో మొట్టమొదటి వ్యక్తి మన ఎమ్మెల్యే కాలే యాదయ్య. బిఆర్ఎస్ పార్టీ వదిలే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన సందర్భంగా ఎప్పుడన్నా రోడ్లను బాగు చేద్దామన్నా ఆలోచన ఎందుకు రావడం లేదు ప్రజల సమస్యలు తీర్చండి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చండి అంటూ నవపేట్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆవేదన. పూర్తి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మాటలతో 10 సంవత్సరాల కాలం గడిపిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి నిరుపేదలందరికీ ఎందుకు కట్టిస్తామని ఆమె ఇచ్చారు ఇచ్చిన సందర్భంగా తిమ్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంగలి శివలీల రాజు ఇంటిని పూర్తిగా నిర్మించారు.. ఈరోజు ఆదివారం గృహప్రవేశం చేసిన కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వము ద్వారా లబ్ధిదారునికి ఐదు లక్షలు మంజూరు చేశారు లబ్ధిదారులు ఎంతో సంతోషంగా గృహప్రవేశం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన నవాబు పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, నవాబు పేట్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, నవాబుపేట్ మండల్ ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ వట్టిమీద పల్లి తిమ్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అనంతగిరిపల్లి,ప్రభాకర్ మాజీ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కర్ణం రఘు, నవాబు పేట్ సర్పంచ్ ఫుల్ మామిడి సర్పంచ్ దాన నర్సింలు, నవాబుపేట సర్పంచ్ గాజుల గూడెం నర్సింహారెడ్డి,యావపూర్ సర్పంచ్ శివ నీల లక్ష్మణ్, తిమ్మారెడ్డిపల్లి ఉప సర్పంచ్ టి.మల్లేష్,జనార్దన్ రెడ్డి,కళ్యాణ్ రావు, తిమ్మారెడ్డిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.





### కృత్రిమ మేధస్సు ఏఐలో భారత్

## సాధిస్తున్న పురోగతి ఎనలేనిది

### కాటేధాన్‌లో మన్‌కీ బాత్‌లో బిజెపి నాయకులు

**రాజేంద్రనగర్ ,(జనంసాక్షి):** కాటేదాన్‌లో గుడూరి అంజి నివాసంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్‌కు మన్ కీ బాత్ ఇన్‌చార్జ్‌గా గుడూరి అంజి ఆధ్వర్యంలో బీజేపీ మెయిలార్దేవ్‌పల్లి డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి సందేశాలు ప్రతి భారతీయునికి ప్రేరణనిస్తాయని తెలిపారు. ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ దేశ ప్రజలను ఉద్దేశించి పలు ముఖ్య అంశాలపై ప్రసంగించారు. కృత్రిమ మేధస్సు ఏఐలో భారత్ సాధిస్తున్న పురోగతిని ప్రస్తావిస్తూ, వ్యవసాయం, పశుసంవర్ధక రంగం, భారతీయ ప్రాచీన జ్ఞాన పరిరక్షణలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. అలాగే ఆన్‌లైన్ మోసాలు, "డిజిటల్ అరెస్ట్" వంటి సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్ లేదా మెసేజులకు స్పందించకూడదని హెచ్చరించారు.దేశ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణతో పాటు భారతీయ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ జోగు రవి కుమార్ గారు, ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బొమ్మ రాజు నరసింహ , వెంకట్రమణ గుప్తా, వై. నర్సిరెడ్డి , జోగు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ కండువా

## కప్పుకున్న మాజీ కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తన అనుచరులతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కొలను హనుమంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గౌరీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితుడనై కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న పలు పథకాలు, అభివృద్ధి పనులు తనను కాంగ్రెస్ పార్టీలో చేరే విధంగా చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి బోనాలు



**షాబాద్, (జనంసాక్షి):** షాబాద్ మండల పరిధిలోని తిమ్మారెడ్డి గూడ మల్లన్న స్వామి బోనాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. మహిళలు మల్లన్న స్వామి ఆలయం వరకు పెద్ద ఎత్తున బోనాలతో బయలుదేరి పోతురాజుల విన్యాసాలు డప్పు చప్పుట్ల నడుమన స్వామివారికి బోనాలు సమర్పించి నైవేద్యాన్ని అందించి తీర్థప్రసాదాలను స్వీకరించి తమ మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు, యువకులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కౌన్సిలర్ లీడర్ బాలయ్య వారసుడిగా రాణించిన జుంటుపల్లి వెంకటేష్

- **1969లో తాత 2026లో మనవడు**
- **57 యేండ్ల తరువాత తాత కుర్చీలో మనవడు, 20 యేండ్ల కళ సాకారం**

**తాండూరు ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** తాండూర్ పట్టణంలోని 19వ వార్డు కౌన్సిలర్ గా సీతారాం పేట్ జుంటుపల్లి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందారు .ఇదే స్థానం నుండి 1967లో అప్పటి పాతతాండూర్ కలుపుకొని లీడర్ బాలయ్య జనతాదళ్ నుండి కౌన్సిలర్ గా ప్రాతినిధ్యం వహించారు. తరువాత జుంటుపల్లి సుదర్శన్ ఎన్నికల్లో పోటీలో ఉన్న ఆయన విజయం సాధించ లేకపోయారు. తాత తండ్రుల రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న జుంటుపల్లి వెంకటేష్ చిన్నతనం నుండే జాతీయ భావాలతో 2001 నుండి 2004 వరకు ఎబివిపి అఖిల భారత విద్యార్థి పరిషత్‌లో పనిచేశారు, ఎం.ఎస్.పి విద్యా ర్థి నాయకుడిగా అనంతరం 2004 నుండి విశ్వహిందూ పరిషత్ లో 2009 నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్తగా నాయకుడిగా వరుసగా మూడు సార్లు భారతీయ జనతా పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పార్టీ వికారాబాద్ జిల్లా కమిటీ అధికార ప్రతినిధిగా, జిల్లా కార్యదర్శిగా పని చేశారు. 2014 సంవత్సరంలో జన చైతన్య యువజన సంఘం స్థాపించి తాండూర్ పట్టణంలో గల మహనీయుల విగ్రహాలను శుభ్రపరుస్తూ వారి జయంతులను ,వర్ధంతులను కన్నుల పండుగగా ఘనంగా నిర్వహించారు.చిన్న చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కళాశాలలో పేద విద్యార్థులకు స్వయంగా ఫీజులు చెల్లించి ఎంతోమందికి అండగా నిలబడి చదువుకు దగ్గర చేశారు, ప్రతి శివరాత్రికి భక్తులకు అల్పాహారం అందించడం, శివ స్వాములకు అల్పారాన్ని అందించడంలో ముందుండేవారు. ప్రతి వేసవికాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి తాండూరు పట్టణానికి వచ్చినవారి దాహం తీర్చడంలో వారి సేవ గణనీయం.కరోనా కష్ట సమయంలో తమ వార్డుతోపాటు బస్తీలోని పేద కుటుంబాలకు దాదాపు 70 క్వింటాళ్ల బియ్యం స్వయంగా పంపిణీ చేశారు.కరోనా సమయంలో ఎన్నో కుటుంబాలకు అండగా నిలబడి నిత్యవసర సరుకులను పంపిణీ చేసి తోడై నిలిచినాడు. ఎందరో పేదింటి చెల్లెళ్ల కొంగుబంగారమై పుస్తెమెట్టలతో ఆర్థిక అండతో అన్నగా నిలబడి పెళ్లిళ్లు చేశాడు.ఎంతటి కష్ట సమయం ఎదురైనా సేవకు వెనుకాడని ఆ ప్రజానాయకుడు 2014, 2020లో 19 వార్డు జనరల్ స్థానం నుండి భారతీయ జనతా పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసి అతి స్వల్ప ఓట్లతో ఓటమిపాలయ్యారు.2026 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో తాండూర్



శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన సహకారంతో తన వెంకటేష్ జుంటుపల్లి అనే నేను... 20 యేండ్ల కౌన్సిలర్ కళ నెరవేర్చుకున్నాడు. కుల మతాలకు, పార్టీలకు అతీతంగా ప్రేమించబడడే వారిలో ఒకడిగా స్నేహపూర్వకమైన వాతావరణంలో రానిస్తున్నాడు, తన తాత లీడర్ బాలయ్య వారసత్వాన్ని రాజకీయ క్షేత్రంలో విజయవంతంగా తీసుకుపోతానని తన 19వ వార్డు సీతారాంపేట్, బృందావన్ కాలనీ, విశ్వంభర కాలనీతో పాటు పాత తాండూర్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటూ స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పదంలో కాలనీని ముందుకు తీసుకువెళ్తానన్నారు.

## అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం

### వీరన్న గుట్ట సంక్షేమ సంఘం



**హయత్ నగర్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** మనసురాబాద్ డివిజన్ పరిధిలోని షిరిడి సాయి నగర్ కాలనీ (వీరన్న గుట్ట)లో కాలనీ సంక్షేమం అధ్యక్షుడు నరసింహ యాదవ్ అధ్యక్షతన కాలనీ పెద్దలు, కాలనీవాసుల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో కాలనీలోని సీతారామచంద్ర స్వామి కళ్యాణ ఉత్సవాన్ని సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాలని వారు నిర్ణయించారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ గత 15 రోజుల క్రితం సంక్షేమ సంఘానికి తెలియకుండానే కొంత మంది వ్యక్తులు దేవాలయ కమిటీని ఎన్నుకున్నారు. గుడికి సంబంధించిన ఏకపక్ష నిర్ణయాలను, ఆ కమిటీని రద్దు చేస్తూ, అలాంటి తప్పులు చేయవద్దని, 58 మంది కాలనీ పెద్దలు, కాలనీవాసులతో నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సంవత్సరము స్వామివారి కల్యాణాన్ని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. స్వామి వారి కళ్యాణం తర్వాత కాలనీవాసులము అందరం కూర్చుని సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి, కొత్త కమిటీ ఏర్పాటు చేస్తామని, అవసరమైతే ఎన్నికల నిర్వహిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బాలరాజు గౌడ్, కోలన్ రాజు, సర్వేష్, రమేష్ చారి, సహాయ కార్యదర్శులు రామకృష్ణ, వనం నరేష్, బ్రహ్మాచారి, నగేష్, సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ పెద్దలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి సేవలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**నిజాంపేట్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి):** జిహెచ్ఎంసి దుండిగల్ సర్కిల్ పరిధి దుండిగల్‌లోని శ్రీశ్రీశ్రీ దుండిగల్ పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం బోనాల వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ అమ్మలను గన్న అమ్మ పెద్దమ్మ తల్లి కరుణా కటాక్షాలు భక్తులపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఫిషరీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చిన్నంగి వెంకటేశం ముదిరాజ్, దేవాలయ కమిటి ప్రెసిడెంట్ తలారి రాజు కుమార్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు చెక్కల లక్ష్మణ్, కుల బాంధవులు , వివిధ సంఘ సభ్యులు సత్య నారాయణ ముదిరాజ్, చినంగి మల్లేష్ ముదిరాజ్, చెల్కల లక్ష్మణ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్, ఆనంద్, గోపాల్ రెడ్డి, నాయకులు కొరివి సత్యనారాయణ ముదిరాజ్, కొరివి నాగరాజు ముదిరాజ్, నవీన్, ముదిరాజ్, పిట్ల సత్యనారాయణ, ఉప్పరి కృష్ణ ముదిరాజ్, సాయి ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి

**కేఎల్ఆర్ సమక్షంలో హస్తం పార్టీలో చేరిన అందుగుల సత్యనారాయణ**



**మహేశ్వరం, (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ నాయకులు రాబోయే ఎంపీటీసీ ,జెడ్పీటీసీ,జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కలిసికట్టుగా పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ అన్నారు.ఆదివారం మహే శ్వరం నియోజకవర్గం జాగృతి ఇన్చార్జి అందుగుల సత్యనారాయణ కేఎల్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...గ్రామ పంచాయతీలు,పట్టణాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్య మన్నారు.వచ్చే ఎన్నికల్లో హస్తం పార్టీ నాయకులకే పట్టం కట్టాలన్నారు. పార్టీ ని వీడిన నాయకులు తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరటం సంతోషకర మన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అఖిల భారత విద్యార్థి సమాఖ్య

# రాష్ట్ర రథసారథిగా పుట్ట లక్ష్మణ్



**బోడుప్పల్ (జనంసాక్షి):** ఫిబ్రవరి 18,19,20 తేదీలలో నిజామాబాద్ పట్టణంలో రాష్ట్ర మహాసభలు ఘనంగా జరిగాయి. సభలో 33 జిల్లాల నుండి 750 మంది విద్యార్థి ప్రతినిధులు హాజరయ్యారు. సభలో విద్యా రంగంలోని సమస్యలపై విస్తృత చర్చ జరిగింది. సభలో నూతన రాష్ట్ర కౌన్సిల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. మహాసభల్లో సంఘం యొక్క రాష్ట్ర సారథిగా (కార్యదర్శి) బోడుప్పల్ సర్కిల్, పీర్జాదిగూడ డివిజన్ కి చెందిన పుట్ట లక్ష్మణ్ ని నూతన కౌన్సిల్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకోవడం జరిగింది. సభలో ఫీజుల పెంపు వ్యతిరేకంగా, ప్రభుత్వ విద్యా రంగ బలోపేతానికి, స్కాలర్‌షిప్‌ల పెంపుకు, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి తీర్మానాలు ఆమోదించబడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నా ఎన్నికకు సహకరించిన ఏఐఎస్ఎఫ్ జాతీయ నాయకత్వానికి, పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, నూతన కౌన్సిల్ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. విద్యార్థుల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత విస్తరించనున్నామని, ప్రతి విద్యాసంస్థలో ఏఐఎస్ఎఫ్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యను కార్పొరేటీకరణ చేయాలనే ప్రయత్నాలను తీవ్రంగా ప్రతిఘటిస్తామని స్పష్టం చేశారు. రానున్న కాలంలో విద్యార్థుల సమస్యలపై ఇంకా పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తానని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై తమదైన శైలిలో ఉద్యమిస్తానని, ప్రభుత్వాలు మారుతున్నా విద్యార్థుల సమస్యలు పరిష్కారం కావడం లేదని,ప్రభుత్వాలు అందరికి సమాన నాణ్యమైన విద్య అందించాలని దాని కోసం మా కార్యాచరణ ఉంటుందని తెలియజేసారు.

## స్టార్క్ ఫిట్‌నెస్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు



**నిజాంపేట్ (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని దుండిగల్ సర్కిల్, మల్లంపేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్క్ ఫిట్‌నెస్ జిమ్ స్టూడియోను ఆదివారం మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షు లు,ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి, చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకులను శంభి పూర్ రాజు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వాహ కులు ఎమ్మెల్సీ ని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లంపేట్ పరిసర ప్రాంత యువత ఆరోగ్యవంతంగా ఉండేందుకు ఈ జిమ్ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఎమ్మెల్సీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి , అర్వ సాయి కిరణ్ , అభిషేక్ , నందు , విష్ణు , అలాగే జిమ్ యాజమాన్యం శివకృష్ణ , చంద్రశేఖర్ , తదితరులు పాల్గొన్నారు.

## విహార యాత్రకు వెళ్లిన వసతి గృహ విద్యార్థిని విద్యార్థులు



**మర్పల్లి (జనంసాక్షి):** ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పట్లూర్, సిరిపురం, మోమిన్ పెట్ విద్యార్థులను ఆదివారం ప్రత్యేక విజ్ఞాన విహార యాత్రకు తీసుకెళ్లారు. చదువుతోపాటు పర్యాటనలు కూడా అవసరమని వాటి ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం సామాజిక అవగాహన పెరుగుతుందని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యాత్రలో భాగంగా సంగారెడ్డి జిల్లాలో ఉన్న సింగూర్ డ్యాం, ఏడుపాయల వన దుర్గ మాత, మెదక్ చర్చి లకు తీసుకెళుతున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో శుక్లావర్ధన్ రెడ్డి, రవీందర్, జైపాల్, తుల్జారామ్ గౌడ్, సుష్మ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు మార్గదర్శనం చేశారు.

## తాటికొండ ప్రబాకర్ గుప్తా మృతి బాదకరం

### ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 22ద(జనంసాక్షి):** తాండూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ మామ తాటికొండ ప్రభాకర్ గుప్తా ఆదివారం స్వర్గస్తులయ్యారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మృతుని కుటుంబానికి చేరుకొని పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తాటికొండ ప్రభాకర్ గుప్తా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్ పర్సన్ నిరజ బాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నాయకులు జుబెర్ లాల తదితరులు ఉన్నారు.



### దేవాలయ నిర్మాణానికి 1,50,000/- రూపాయల విరాళాన్ని అందజేసిన

# జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రఘువీర్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీ రామా హిల్స్ కాలనీలో నిర్మిస్తున్న పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ద్వార ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు పూజా కార్యక్రమాలలోజక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు ఇచ్చిన మాట ప్రకారం ఆలయ నిర్మాణానికి జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున 1,50,000/- అక్షరాల లక్షా యాభై వేల రూపాయల విరాళాన్ని, ఆలయ కమిటీకి అందజేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో అక్కడికి విచ్చేసిన కాలనీవాసులకు, భక్తులకు అన్న వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగరంగ వైభవంగా వేడుకను నిర్వహించిన ఆలయ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, ఆ ఆంజనేయుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం, కాలనీ వాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్నంతో దగ్గుబాటి మాటామంతీ

## పురంధేశ్వరిని పలుకరించిన మహేందర్ రెడ్డి

**తాండూరు ఫిబ్రవరి 22(జనంసాక్షి) :** మాజీ మంత్రి శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, సీనియర్ మాజీ తెలుగుదేశం పార్టీ నేత దగ్గుబాటి వెంకటేశ్వరరావులు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకున్నారు. తాండూర్ మండలం జునుగుర్తి గ్రామంలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కొత్త ఇతరులతో సాగిన కార్యక్రమంలో పట్నం మహేందర్ రెడ్డి, దగ్గుపాటి వెంకటేశ్వరరావు, సీనియర్ బీజేపీ నేత పురందరేశ్వరీలు పరస్పరం కలుసుకున్నారు. కార్యక్రమంలో బాగున్నారా అంటూ మహేందర్రెడ్డి దగ్గుపాటి వెంకటేశ్వర్లు పరస్పరం పలకరించారు. చాలా రోజులైంది మిమ్మల్ని కలిసి అంటూ దగ్గుబాటి ఆప్యాయంగా మహేందర్రెడ్డి తో కుశల ప్రశ్నలు వేశారు. తమకు మంచి అనుబంధం ఉందని పక్కనే ఉన్న కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కు, సీనియర్ నేతలకు మహేందర్ రెడ్డిని పరిచయం చేశారు. ఇదే సందర్భంలో మహేందర్ రెడ్డి సైతం వెంకటేశ్వర్ రావుతో తనకున్న సాహిత్యం నేపథ్యంలో మాట్లాడుకుంటూ పక్కనే ఉన్న దగ్గుపాటి పురందరి శరిని లిబాగున్నారా అమ్మలి అంటూ పలకరించారు. పురందేశ్వరి సైతం మహేందర్ రెడ్డిని పలకరించింది. యోగక్షేమాలు తెలుసుకుంది. గతంలో అంత టిడిపిలో పనిచేసిన నేపథ్యంలో స్థానిక నాయకులు సైతం వారి మాట ముచ్చటను ఆసక్తిగా విన్నారు. ఫోటోలకు ఫోజులిచ్చారు.




### తాండూరుతో పాటు జిల్లా వ్యాప్తంగా శ్రీనివాస్ రెడ్డి చర్చ

### జిల్లా పరిషత్ చైర్మన్ ఇస్తే కాంగ్రెస్ మరింత పటిష్టం



**తాండూరు ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** సాధారణ వ్యక్తి నుండి అసాధారణ వ్యక్తిగా మారిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి అటు వ్యాపారం ఇటు రాజకీయంలో దూసుకుపోతున్నారు. నాటి నుంచి నేటి వరకు ఎక్కడ ఆత్మవిశ్వాసం కోల్పోకుండా తాను నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగుతున్నాడు. ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటూ భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులుగా మారారు. రాజకీయంలో ఎవరెన్ని కుట్రలు చేసినా వ్యూహాత్మకంగా వాటిని తిప్పికొడుతూ అక్రమార్కుల గుండెల్లో గుణపం గుచ్చుతున్నాడు. కాంగ్రెస్ పార్టీలో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఒక వ్యక్తిగా కాకుండా శక్తిగా పనిచేయడంతో అసెంబ్లీ ఎన్నికల్లో అన్నను గెలిపించుకున్నాడు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రారంభంలో అనారోగ్యంతో కాస్త దూరం ఉన్న ప్రత్యర్థులు చేసిన కుట్రలను పసిగట్టి తన ఆరోగ్యాన్ని పక్కనపెట్టి అన్నీ తానై.. కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులందరికీ తోడై చక్కటి స్కెచ్ తో అభ్యర్థులను గెలిపించాడు. ఓడుతారు అన్న చోటే గెలుపుని చూపించాడు. దీంతో తాండూరు మున్సిపల్లో కాంగ్రెస్ చైర్మన్ ఏకగ్రీవంగా కావడం జరిగింది. దీంతో ప్రత్యర్థులు బేజారయ్యారు. కొందరు వ్యక్తులు నమ్మించి మోసం చేస్తున్న కుట్రలను శ్రీనివాస్ రెడ్డి పసిగట్టడంతోనే కాంగ్రెస్ భారీ విజయం సాధించిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. దీంతో తాండూరుతో పాటు జిల్లా వ్యాప్తంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి రాజకీయ నైపుణ్యతపై చర్చ జరుగుతుంది. త్వరలో జరిగే జడ్పిటిసి ఎన్నికల్లో జిల్లా పరిషత్ చైర్మన్గా అధిష్టా నం అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలాన్ని పుంజుకుంటుం దని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో అవకాశం రాకుంటే రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాండూ రు లేదా పరిగి నియోజకవర్గం నుండి తప్పనిసరిగా ఎమ్మెల్యేకు పోటీ చేసే అవకాశం లేకపోలేదని తన అభిమానులు పేర్కొంటు న్నారు. ఇదే విషయంపై పలుమార్లు పాత్రికేయులు ప్రశ్నిస్తే ఎప్పుడు ఏమి జరిగేది ఉంటే అప్పుడే జరుగుతుందని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి నవ్వుతూ సమాధానం చెబుతున్నారు. రాజకీయంలోనే కాకుండా ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడ పార్టీలకు అతీతంగా శ్రీనివాస్ రెడ్డి సేవలు చేయడంతో ప్రజలు జేజేలు పలుకుతున్నారు.



## పూర్వ విద్యార్థులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం

**చేవెళ్ల, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** మండల పరిధిలోని గుండాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి 2003-20004 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఎంతోకాలం తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల రోజుల అనుభవాలను పరస్పరం పంచుకుంటూ ఆప్యాయ వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జయసింహ రెడ్డి, ఆశీర్వాదం, శ్రీనివాస్ చారి, రాములు, రాంరెడ్డి, బాల్ రాజ్, హరికృష్ణ, ప్రమీళ పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు విద్యార్థి దశలో ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వం తమ జీవితంలో ఎంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు.

## పాశం బుచ్చి యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



బోడుప్పల్-జనంసాక్షి : మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఫీర్జాదిగూడ వివేకానంద నగర్ కాలనీలో ఆదివారం ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాశం బుచ్చి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని కాలనీ అధ్యక్షుడు కొండే శంకర్ మరియు కాలనీ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దర్గా దయాకర్ రెడ్డి, ఫీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని శిబిరాన్ని సందర్శించారు. కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. స్థానిక ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం కోసం ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కాలనీ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు స్థానికులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సంత్ నిరంకార్ ఆధ్వర్యంలో చేవెళ్లలో శ్రమదాన కార్యక్రమం

- పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత
- మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి



**చేవెళ్ళ ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :** పరిసరాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమతవెంకట రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణం కేంద్రంలో సంత్ నిరంకార్ ఆధ్వర్యంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. మహాశివరాత్రి జాతర సందర్భంగా వెంకటేశ్వర పుష్కరిణి లో పేరుకుపోయిన చేత్తను క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. సంత్ నిరంకార్ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రమదాన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సమతా వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పరిసరాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, జాతరలకు వచ్చే భక్తులు పరిశుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సంత్ నిరంకార్ టీం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండారి శైలజఆగి రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మూడవత్ కృష్ణ నాయక్, సంత్ నిరంకార్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

